# గ్రామాల అభివృద్ధిలో యువతే కీలక పాత్ర



ఝరాసంగం ఆగస్టు 22(వాయిస్ టుడే): జహీరాబాద్ లోని మహిళా కాంగ్రెస్ కార్యలయంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలతో స్వచ్ఛందంగా సామాజిక కారిక్రమాలు చేస్తున్న నాయకుల సమావేశం.సమావేశానికి ఉద్దేశించి జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి అస్మా గారు మట్లాడుతూ గ్రామాలలో యువత స్వచ్ఛందంగా సేవ చేయడం చాలా సంతోషదాయకమని, గ్రామాలలో ఉన్న సమస్యలను తమ సామర్థ్యం కొలది పరిష్కరిస్తూ మరియు ఇతర ఏవైన సమస్యలుంటె సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాలని, గ్రామాలలో ఎలాంటి అసాంఘిక కారిక్రమాలకు తావివ్వకుండ, చెడు వ్యసనాలకు మరియు అనవసరమైన బెట్టింగ్ అప్స్ జోలికి పోకూడదని గ్రామాల్లో అవగాహన కల్పించాలని అన్నారు.అర్హులైన వారిని పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు చేరేలా సంస్థ నాయకులు బాధ్యతలు తీసుకోవాలని, ఎవరికి తోచిన రీతిగా వారు కారిక్రమాలు చేయకుండా నియోజకవర్గంలో స్వచ్ఛందంగా చేస్తున్న కారిక్రమాలకు ఒక్క సమూహంగా ఎర్పడి జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ఒక ఏజెండానూ రూపొందించాలని సూచించారు.. పాల్గోన్న వారికి మరిన్ని కారిక్రమాలు చేసే విధంగా ఆర్థిక సహాయం మరియు యూనిఫార్మిటిని అందించారు.ఈ కారిక్రమంలో ప్రశాంత్, రాములు, భాగవత్, సోహెల్, శ్రీకాంత్, భాను ప్రసాద్, ఆసిఫ్ మియా, గుండప్ప, కల్లెప్ప, కృష్ణ చారి, అవినాష్ రెడ్డి, మోహన్ రాథోడ్ తదితరులు పాల్గోన్నారు.



## సహాయం చేయడం ఓ బాధ్యతగా అలవాటు చేసుకోవాలి : MEO నీరజ

చుంచుపల్లి ఆగస్టు 22 (వాయిస్ టుడే ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం, అంబేద్కర్ నగర్ స్కూల్ మరియు ములుగు గూడెం స్కూల్ లో చదువుకునే పిల్లలకు ౦ఎ. అబ్దుల్ బాషిత్, గౌరీ శంకర్, దుర్గా ప్రసాద్ అనే దాతల సహకారంతో యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు జరప్ల బాలు స్టేషనరీ ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథి మండల విద్యాశాఖాధికారి నీరజ మాట్లాడుతూ ఒకవైపు అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి బ్లడ్ ఏర్పాటు చేస్తూ, మరో వైపు పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటడం, ప్రభుత్వ పాఠశాలలో కావలసిన వసతులను ఏర్పాటు చేయడం, వివిధ మెడికల్ సర్వీసెస్ అందించడం, విద్యార్థులకు కావలసినవి దాతల సహకారంతో అందించడం వంటి ఎన్నో కార్యక్రమాలు చేయడం అభినందనీయమని, ప్రతి ఒక్కరు సహాయం చేయడం ఓ బాధ్యతగా అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలాజీ, రాములు, గ్రామ పంచాయతీ సర్పంచ్ సీతారాములు, కమిటీ చైర్మన్ రజిత, ఉపాధ్యాయులు రాము, వెంకటమ్మ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 97 ను తక్షణమే రద్దు చేయాలి లేదంటే విద్యార్థుల పక్షాన ఉద్యమిస్తాం

### BRS విద్యార్థి విభాగం జిల్లా నాయకులు జూపెల్లి దుర్గాప్రసాద్

కొత్తగూడెం ఆగస్టు 22 (వాయిస్ టుడే ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కార్పొరేషన్ కొత్తగూడెం పరిధిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో బిఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో జీవో నెంబర్ 97 రద్దు చేయాలని నిర్వహించినటువంటి నిరసన కార్యక్రమంలో పాల్గొని జూపెల్లి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి జీవో నెంబర్ 97 రాష్ట్ర పాలిటెక్నిక్ విద్య మరియు డిప్లొమా కోర్సులను కొత్తగా ఏర్పడిన శక్తి విభాగం మరియు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ (వైఐఎస్‌యూ) పరిధిలోకి విలీనం చేయాలని ఈ జీవో ప్రతిపాదిస్తోంది అని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఈ జీవో నిలిపివేయాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 75 వేల పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు అంధకారం అవుతుందని, జీవో 97 కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు కర్మాగారాల విభాగాన్ని శక్తి (గానూఖు×)గా పేరు మార్చి, పాలిటెక్నిక్ కళాశాలలను వైఐఎస్‌యూ తో అనుసంధానించబడిన ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం పి పి పి పరిధిలోకి తరలిస్తుంది అని ఈ చర్య స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (గాదీజు) యొక్క స్వయంప్రతిపత్తికి భంగం కలిగిస్తుందని మరియు జుజజు ద్వారా లాటరల్-ఎంట్రీ బి.టెక్ ఎంపికలను రద్దు చేసే అవకాశం ఉందని చెబుతూ,ఈ విధానం టెక్నికల్ డిప్లొమా ప్రమాణాలను ప్రాథమిక శారీరక శ్రమ శిక్షణగా తగ్గిస్తుందని మరియు ఆర్థిక భారాన్ని పెంచుతుందని ఆయన పేర్కొన్నారు, కాబట్టి తక్షణమే ఈ యొక్క జీవోను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ లేనియెడల విద్యార్థుల తరపున పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని కార్యాచరణ ప్రకటిస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గూడెల్లి ముఖేష్, వాసు మల్ల గౌతం, రవి తేజ, నజీర్,సన్నీ, తదితరులు పాల్గొన్నారు

## కొల్లూరులో బోరుబావి ఏర్పాటు తాగునీటి సమస్యకు పరిష్కారం



ఝరాసంగం ఆగస్టు22 : ఝరాసంగంమండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి నూతన బోరుబావిని ఏర్పాటు చేశారు. జహీరాబాద్ ఎంపీ శ్రీ సురేష్ కుమార్ షెట్కార్ ఎంపీ నిధుల సహకారంతో ఈ బోరుబావి పనులను చేపట్టారు. బోరు వేయగా దాదాపు 2 అంగుళాల మేర సమృద్ధిగా నీరు లభించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ?ఈ సందర్భంగా భూమిపూజ నిర్వహించి బోరుబావి పనులను ప్రారంభించారు. అనంతరం గ్రామ సర్పంచ్ చింతలగట్టు శివరాజ్ మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం వల్ల ఎలాంటి తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఈ బోరుబావి ఎంతగానో దోహదపడుతుందన్నారు. గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు నిధులు మంజూరు చేసిన ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్‌తో పాటు మండల పెద్దలు హనుమంత్ రావు పాటిల్‌కు గ్రామస్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సీహెచ్ రాజ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల/గ్రామ నాయకులు డప్పూర్ సంగమేష్, సర్పంచ్ చింతలగట్టు శివరాజ్, వార్డు సభ్యులు వై. నాగేష్, సీహెచ్ మాణయ్య, సీ. ప్రకాష్, మాజీ వార్డు సభ్యులు ఎం. విష్ణు, గ్రామ పెద్దలు మంగలి మొగులయ్య, ప్రవీణ్ పాటిల్, వీరన్న పాటిల్, నరసింహారెడ్డి, డప్పూర్ రాములు, డప్పూర్ బీరన్న, ఫీల్డ్ అసిస్టెంట్ సీ. సుభాకర్, తుక్కయ్య, యువకులు సతీష్ గౌడ్, ఎర్ర కిష్టన్న, డి. శేఖర్, అక్కమ్మోల సంగన్న, జగదీష్, హరి, దేవదాస్, నర్సింలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు మెరుగైన వైద్యమే లక్ష్యం

### రూ.15 లక్షల ఎల్‌ఓసీ పత్రాలు అందజేసిన జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు

ఝరాసంగం, ఆగస్టు 22 (వాయిస్ టుడే) : జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన ముగ్గురు అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో అత్యవసర వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మొత్తం రూ.15 లక్షల విలువైన ఎల్‌ఓసీలను జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు మంజూరు చేయించారు. కవెల్లి గ్రామానికి చెందిన పద్మారావుకు రూ.5 లక్షలు, పస్తాపూర్ గ్రామానికి చెందిన మొగులయ్య కుమారుడు అనిల్‌కు రూ.5 లక్షలు, గుంతమర్పల్లి గ్రామానికి చెందిన రాజుగౌడ్‌కు రూ.5 లక్షల చొప్పున ఎల్‌ఓసీలు మంజూరయ్యాయి. మంజూరైన ఎల్‌ఓసీ పత్రాలను ఎమ్మెల్యే మాణిక్ రావు తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు తమ ఆపద సమయంలో అండగా నిలిచి, వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే మాణిక్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే మాణిక్ రావు పేర్కొన్నారు.



## ఝరీ బి గ్రామంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)ఆగస్టు 22: రెండవ శనివారం సందర్భంగా ముథోల్ మండలం ఝరీ బి గ్రామంలోని శివాలయం వద్ద గైక్వాడ్ సాయినాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు, హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి మాట్లాడుతూ ఝరీ బి గ్రామంలోని శివాలయం ఎంతో ప్రత్యేకమైనదని, ఆలయ అభివృద్ధికి గ్రామస్థులు, దేవాలయ కమిటీ సభ్యులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. భక్తి కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గ్రామంలో ఆధ్యాత్మికత, ఐక్యత మరింత పెరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్, మాజీ ఆత్మ చైర్మన్ పోత రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఉత్తం భలేరావు, మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ గని, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేకల దేవీదాస్, మాజీ ఎంపీటీసీ జే. శివదాస్, కొత్తూరు శంకర్, సాహెబ్ రావు, దేవాలయ కమిటీ సభ్యులు అసం బాబు, ఉత్తమ్ పటేల్, దత్త పటేల్, బోడ్డేవాడ్ సాయినాథ్, అసం మాధవ్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




## జీవో నెం.97ను వెంటనే రద్దు చేయాలి: బీజేవైఎం

### నిర్మల్‌లో బీజేవైఎం ఆధ్వర్యంలో ధర్నా

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఆగస్టు 22బీ జీవో నెం.97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలోని శివాజీ చౌక్‌లో ధర్నా నిర్వహించారు. పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో కలిసి బీజేవైఎం నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు బీజేవైఎం నాయకులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దొడ్డికింది నిరంజన్ రెడ్డి, కౌన్సిలర్లు సూరజ్ నాయక్, సాత్విక్, బీజేవైఎం నాయకులు వెంకటేష్, భరత్, విజయ్, సృజన్, బంటి, చరణ్, దీక్షిత్, అనిల్, శ్రీకాంత్, మధు, ప్రణయ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి ర్యాలీ - బాధితులకు ఆర్థిక సాయం

కృష్ణా జిల్లా/గన్నవరం (వాయిస్ టుడే ) కృష్ణాజిల్లా, గన్నవరం నియోజకవర్గం, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రపంచ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న వి.యన్. పురం కాలనీకి చెందిన అల్లుమిల్లి గోపీనాథ్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని గొట్టం వెంకట రవి బాబు ద్వారా చెక్కు రూపంలో అందజేశారు. అలాగే ప్రమాదానికి గురైన జెడ్పీహెచ్ఎస్ బాయ్స్ స్కూల్ విద్యార్థి అవుటపల్లి రాజకుమార్ వైద్య ఖర్చుల కోసం రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని డాక్టర్ విజయకుమార్ ద్వారా చెక్కు రూపంలో పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ మేడిపల్లి బాలకృష్ణమూర్తి, కో-చైర్మన్ వీసం ప్రసాదరావు, కన్వీనర్ శ్రీకాకుళపు సత్యనారాయణ, అధ్యక్షుడు కర్రా వరప్రసాద్, కార్యదర్శి వి.వి. కృష్ణమోహన్, గౌరవ సలహాదారు ముక్కామల సుబ్బారావు, డైరెక్టర్లు సయ్యద్ లాల్, యార్కా రెడ్డి సంజీవరెడ్డి, ఉపాధ్యక్షుడు పువ్వల బాబ్జి, సభ్యులు దొడ్డ కుమార్, గుర్రం రాజబాబు, తంగెళ్లమూడి రవి ప్రకాష్, షేక్ ఆదామ్ వలి, తిరువీధి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రియదర్శిని కాలేజ్ ప్రిన్సిపాల్ డా. ఎన్. లక్ష్మీనారాయణ పుట్టినరోజు వేడుకలు



కృష్ణా జిల్లా/గన్నవరం:(వాయిస్ టుడే): తెనాలిలోని ప్రియదర్శిని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ డైనమిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. లక్ష్మీనారాయణ పుట్టినరోజు వేడుకలు గన్నవరం సిటీ ఆఫీస్‌లో శనివారం ఘనంగా జరిగాయి. కాలేజ్ అడ్మిషన్ డైరెక్టర్ చిన్ని పెన్నాడ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేసి ప్రిన్సిపాల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అడ్మిషన్ డైరెక్టర్ చిన్ని పెన్నాడ మాట్లాడుతూ---సంస్థ చైర్మన్ చందు రామారావు, సెక్రటరీ చందు విజయలక్ష్మిల ప్రోత్సాహంతో, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ కళాశాలను ప్రగతిపథంలో ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. ఆయన పుట్టినరోజు వేడుకలను గన్నవరం కార్యాలయంలో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనేక ఇంజనీరింగ్ కళాశాలలు భారీగా ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ, తమ సంస్థ 'అటానమస్' గుర్తింపు కలిగి ఉండి కూడా ప్రభుత్వం అందించే ఫీజులతోనే నాణ్యమైన విద్యను అందిస్తోందని తెలిపారు. ప్రముఖ బహుళజాతి కంపెనీలను ఆహ్వానించి విద్యార్థులకు అత్యధిక ప్రాంగణ ఎంపికల (ప్లేస్‌మెంట్స్) ద్వారా ఉద్యోగాలు కల్పిస్తుండటంతో తల్లిదండ్రులు తీవ్ర ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం సిటీ ఆఫీస్ సిబ్బంది, కళాశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవాలని నాల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి



ఝరాసంగం ఆగస్టు22 (వాయిస్ టుడే): న్యాల్కల్ మండలంలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు, పౌరురాలు రాష్ట్ర ఎన్నికల సంఘం కల్పించిన నూతన ఓటు నమోదు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని న్యాల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి కోరారు. 18 సంవత్సరాలు నిండిన వారు ఫారం నంబర్--6ను పూర్తి చేసి, నేరుగా బీఎల్‌ఓ (దీూా) లేదా మీ సేవ కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకుని నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా బలమైన ప్రజాస్వామ్య నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## నాయకులకు ఘన సన్మానం



రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణ మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ రవీందర్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గోసంగి కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి కలమడుగు తిరుపతినీ జగిత్యాల జిల్లా కమిటీ నాయకులు జిల్లా గౌరవ అధ్యక్షులు నేరళ్ళ వినోద్ కుమార్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కలమడుగు రమేష్, జిల్లా అధికార ప్రతినిధిగా మొలుగు వెంకటేష్ లను జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఘనంగా శాలువా కప్పి సన్మానం చేసారు అనంతరం వారు సంఘానికి నిస్వార్థంగా సేవ చేసి సంఘాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలని నూతన నాయకులకు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో రాయికల్ పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్ మండల అధ్యక్షుడు బర్కాం మల్లేష్ కౌన్సిలర్ లు రాకేష్ నాయక్ నాగరాజు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మరంపెల్లి రాణి సాయి కుమార్ గోసంగి కుల అధ్యక్షులు మహేష్ తెరాస నాయకులు రామచంద్రం, గంగారెడ్డి యూత్ నాయకులు రాంప్రసాద్ మహేందర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.